ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 22 మే, 2024 | పేజీలు : 5



దేశాన్ని కంప్యూటర్ యుగంలోకి నడిపించిన రాజీవ్‌గాంధీ

మెయిన్‌లో...

## కాంగ్రెస్, కమ్యూనిస్టుల కలయికతో
# మల్లన్న విజయం ఖాయం

సిపిఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి




మెయిన్‌లో...

## ఎంజియు ఫలితాల విడుదల



**ప్రజాపక్షం / నల్లగొండ టౌన్ :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని బి.ఎడ్ సెమిస్టర్ 1, డిగ్రీ సంవత్సరం వారి బ్యాక్లాగ్ పరీక్షల ఫలితాలను ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి తమ ఛాంబర్ లో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి లక్ష్మీప్రభలతో కలిసి మంగళవారం విడుదల చేశారు. బిఈడిలో మొత్తం 2620 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 1828 మంది పాస్ అయినట్లు, 789 మంది ప్రమోట్ అయినట్లు తెలిపారు. సంవత్సరం వారి డిగ్రీ బ్యాక్లాగ్ ఫలితాల్లో మొదటి సంవత్సరం 443 మందికి గాను 198, రెండవ సంవత్సరం 549 మందికి గాను 251, మూడవ సంవత్సరం 1051 మందికి కాను 556 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షలను అత్యంత పారదర్శకంగాను సత్వరం నిర్వహించడంతోపాటు ఫలితాలను విడుదల చేయడంలో విశ్వవిద్యాలయం ముందుంటుందని అందుకు అధికారుల కార్యదక్షతను ప్రశంసించారు.

## ఓటర్లు ఓటువేసే సమయంలో
# జాగ్రత్తలు పాటించాలి

జిల్లా కలెక్టర్
దాసరి హరిచందన



**ప్రజాపక్షం/నల్లగొండటౌన్ :** నల్లగొండ,వరంగల్,ఖమ్మం శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా బ్యాలెట్ పేపర్ తో పాటు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన వాయిలెట్ స్కెచ్ పెన్ ను మాత్రమే ఉపయోగించాలని . జిల్లా కలెక్టర్, శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఓటరు ఓటు వేసేందుకు ఎంచుకున్న అభ్యర్థికి ఎదురుగా 1, లేదా 2,లేదా 3, 4 ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో పేర్కొనాల్సి ఉంటుందని తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటు కింద 1 వ అంకెను, ఒక అభ్యర్థి కి ఎదురుగా ఉన్న స్థలంలో మాత్రమే మార్కు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, బ్యాలెట్ పేపర్ లో పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3, వంటి అంకెల రూపంలో మాత్రమే ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాలని వెల్లడించారు.ఓటర్లు ఓటు వేసేటప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా భారతీయ సంఖ్యలైన 1,2,3,లేదా రోమన్ తరహాలో మార్క్ చేయవచ్చని పేర్కొన్నారు. ఒకవేళ ఓటరు నోటాకు ఓటు వేయవలసినట్లయితే బ్యాలెట్ పేపర్ పై 1,2,ప్రాధాన్యతల తర్వాత 3 వ ప్రాధాన్యతా ఓటును నోటాకి ఎదురుగా మార్క్ చేయవచ్చని తెలిపారు.

**చేయకూడని అంశాలు :** బ్యాలెట్ పేపర్ పై ఇద్దరు అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు 1 వ సంఖ్య ఇవ్వకూడదని, అలాగే బ్యాలెట్ పేపర్ పై సంతకం చేయడం, లేదా ఇనిషియల్ వేయటం, పేరు, అక్షరాలు వంటివి రాయకూడదని వెల్లడించారు. ఓటరు బ్యాలెట్ పేపర్ పై 1,2,3,4,5 సంఖ్యల రూపంలో మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వాలని, పదాల రూపంలో, వన్, టూ, త్రీ అని రాయకూడదని స్పష్టం చేశారు. అలాగే బ్యాలెట్ పేపర్ పై రైట్ మార్క్ టిక్ చేయడం లేదా ఇంటు మార్కు పెట్టడం వంటివి సైతం చేయకూడదని పేర్కొన్నారు .ఒకే అభ్యర్థికి రెండు ప్రాధాన్యతలు ఇవ్వకూడదన్నారు.వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఎం ఎల్ సి ఎన్నికలలో ఓటర్లు వారి ఓటు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మల్లన్నను ఓడించేందుకు
# బిఆర్ఎస్, బిజెపి కుట్ర

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



మెయిన్‌లో...

## లింగనిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు




మెయిన్‌లో...

# నాలాలో వర్షపు నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** నాలాలో వర్షపు నీరు సక్రమంగా వెళ్లేలా ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు సలిగంటి వీరేంద్ర, 16వ వార్డు ప్రజలు, రైతులు తండు లింగయ్య, దేగల రమేష్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 16వ వార్డులో నిజాం కాలం నాటి 33 ఫిట్ల నాలాను గత ప్రభుత్వంలోని నాయకులు ఆక్రమించి గోడకట్టారని ఆందనళ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలాను ఆక్రమించి అడ్డుగా ప్రహరీ గోడ కట్టడంతో ఎగువన నుంచి వచ్చే వర్షపు నీరు సక్రమంగా కిందకు వెళ్లకపోవడంతో పంట పొలాలు, ఇండ్లు నీట మునుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాలాకు అడ్డంగా కట్టిన గోడలను తొలగించాలని గతంలో ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు సర్వే చేసి నక్షతో హద్దులను గుర్తించి నాలాను క్రమబద్ధీకరిస్తుండగా అక్రమణదారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వారి బెదిరింపులతో జెసిబి డ్రైవర్లు పని చేయకుండా నిలిపి వేశారని చెప్పారు. అధికారులు నాలా క్రమబద్దీకరణ సజావుగా జరిగేలా చూడాలని లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు ప్రజలు, రైతులు ఇస్మాయిల్, సంజీవరెడ్డి, జలందర్ రెడ్డి, బూర రవి, హుస్సేన్, పన్నాల కృష్ణారెడ్డి, వై మురళి, సుంకరి లింగయ్య, ఆల్గాస్ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలి



**ప్రజాపక్షం/ సూర్యాపేట:** అన్ని రకాల ధాన్యానికి ప్రభుత్వం రూ. 500 బోనస్ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతులకు బోనస్ ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడంతో మంగళవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఎదుట రైతులు సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ సన్న రకం ధాన్యానికి మిల్లుల్లో ఎక్కువ ధర రావడంతో మార్కెట్‌కు రావడం లేదని, మార్కెట్‌కు వచ్చే దొడ్డ రకం ధాన్యానికి బోనస్ ఇవ్వాలన్నారు. నేల స్వభావాన్ని బట్టి నల్లరేగడి నేలల్లో ఎక్కువశాతం రైతులు దొడ్డురకం ధాన్యాన్ని సాగు చేస్తున్నారని చెప్పారు. రైతుబంధు సకాలం ఇచ్చి రైతు రుణమాఫి చేయాలన్నారు. ఇస్తాలపురం,ఆత్మకూర్ ఎస్, రామన్నగూడెం, కాసరబాద, పెన్‌పహాడ్, చివ్వెంల గ్రామాలకు చెందినరైతులుతూడిరాములు, గునగంటి భిక్షం, జటంగి వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, జూలకంటి మల్లయ్య, సైదులు, వెంకన్న, లక్ష్మ య్య, యలమంచయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌కు అంతరాయం

**ప్రజాపక్షం/చింతలపాలెం:** మండలంలోని దొండపాడు 33/11కెవి సబ్‌స్టేషన్ పరిధిలోని దొండపాడు ఫీడర్ పరిధి లైన్‌లో విద్యుత్ మరమ్మత్తు పనులు చేపట్టడం జరుగుతుందని దీనిలో భాగంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు మండల విద్యుత్ ఏఈ హరిక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రేమేందర్‌రెడ్డి గెలుపుకై ప్రచారం

**ప్రజాపక్షం/నాంపల్లి:** నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నికల్లో భాగంగా మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో పట్టభద్రులను కలిసి బిజెపి ఎంఎల్‌సి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రులు, నిరుద్యోగుల పక్షాన పోరాడి మన హక్కులను ప్రశ్నించే నాయకుడిగా ప్రేమేందర్‌రెడ్డిని శాసనసభకు పంపేందుకు మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, మంటిపల్లి శ్రీశైలం, బిజెవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, చల్లమల కాంతరెడ్డి, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# జనార్ధన్ మరణం ప్రజాఉద్యమాలకు తీరనిలోటు



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ జలగం జనార్ధన్ మరణం విప్లవోద్యమానికి,కార్మిక,రైతాంగ,ప్రజాఉద్యమాలకు తీరనిలోటని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పి.లక్ష్మ య్య, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావులు అన్నారు.మంగళవారం మండలంలోని వెలిదండ గ్రామంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ జనార్దన్ తృతీయ వర్ధంతి సందర్భంగా వారు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ప్రజా విప్లవోద్యమంలో అనేక ఆటుపోట్లను, నిర్బంధాలను,అక్రమ అరెస్టులను తట్టుకుని తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరివరకు ఆచరించాడనికొనియాడారు.కష్టాలబాటలోకష్టజీవులకు అండగా నిలిచిన ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ జనార్ధన్ అన్నారు.పేదప్రజల కోసమే పరితపించిన పేదల గుండె కామ్రేడ్ జనార్ధన్ అని, విప్లవమే జీవితంగా ప్రజలే ఆస్తిగా భావించిన కామ్రేడ్ జనార్ధన్ ప్రజల కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. మోదీ ఫాసిస్ట్ చర్యలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాలవైపు నడుపుతూ బలమైన ప్రజాప్రతిఘటన ఉద్యమాలను నిర్మించడమే జనార్ధన్‌కు నిజమైన నివాళి అన్నారు. సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకులు మాశెట్టి అంజయ్య,పెద్ద సాంబయ్య, చింతమల్ల అంజయ్య, సైదులు, అరుణోదయ జిల్లా నాయకులు గండు నగేష్, ఐఎఫ్‌టియూ జిల్లా ఉపాధ్యక్షుడు కామళ్ల శ్రీను, జలకర ముత్తయ్య, పోటు మంగమ్మ,పోటు శ్రీహరి పాల్గొన్నారు.

# దేశాన్ని ఆధునీకత వైపు నడిపింది రాజీవ్‌గాంధీ





**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** దేశాన్ని ఆధునీకత వైపు నడిపింది మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ అని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి అన్నారు.మంగళవారం ఇందిరాభవన్‌లో రాజీవ్‌గాంధీ వర్థంతిని ,జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించింది గాంధీ కుటుంబం అన్నారు. దేశం సాంకేతికంగా ముందుడుగు వేసే అనేక నిర్ణయాలను రాజీవ్ గాంధీ ప్రధానిగా పనిచేసినకాలంలో తీసుకున్న విధానాలే అన్నారు. నాయకులు,ప్రజాప్రతినిధులు రాజు నాయక్, కారింగుల వెంకటేశ్వర్లు, జక్కుల శంభయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, జక్కుల మల్లయ్య, ముశం సత్యనారాయణ, వల్లపుదాసు కృష్ణ, సైదా మేస్త్రీ, చప్పిడి సావిత్రి,బెంజిమెన్, లచ్చిమళ్ల నాగేశ్వరరావు, యోహాన్, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కంకణాల పుల్లయ్య, చలిగంటి జానయ్య, బెల్లంకొండ శ్రీనివాస్,కందుల వెంకన్న, బంటు సైదులు, లాల్‌గౌడ్, రారెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల:** పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీవర్ధంతినిర్వహించారు. వర్ధంతిలో భాగంగా కాంగ్రెస్‌నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు కొణతంచినవెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం దేశ ప్రజలు అనుభవిస్తున్న సాంకేతికతకు రాజీవ్‌గాంధీ ఆద్యుడన్నారు. మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు, మచ్చ శ్రీనివాస్,కౌన్సిలర్ రణపంగ నాగయ్య, షేక్ భాషా, మండల కాంగ్రెస్ పార్టీఉపాధ్యక్షుడు సిద్ధంగ రామకృష్ణ, పిఏసిఎస్ డైరక్టర్ శంకరాచారి,నాయకులు చింతమల్ల సైదులు, వెంకటేశ్వర్లు,ఖాదర్, పాండు నాయక్, కొణతంరాంరెడ్డి,కొణతం కృష్ణారెడ్డి, సైదా నాయక్,జగన్నాధచారి ఉన్నారు.

## ఆంజనేయస్వామికి పూజ

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్:** మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీ నరసింహ దేవాలయంలో ఉన్న క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామివారికి ఆలయ అర్చకులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఇంచార్జ్ ఈవో టి.వెంకటచలపతిరావు, అర్చకులు హరీష్‌కుమారాచార్యులు, మనోహరచార్యులు, కోగంటి శ్రీరంగ రామానుజన్, కోదాటి వెంకట రమణారావు,శేఖర్‌రెడ్డి,బత్తిని లలిత, శ్రావ్య, అక్షర, లోకేష్,యశ్వంత్,ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

## ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** నల్లగొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బిజెపి తరపున పోటీ చేస్తున్న గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి పట్టభద్రులను కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం పట్టణంలో పట్టభద్రులను కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు.ఆమె మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక ప్రేమేందర్ రెడ్డి గెలుపుతోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించబడతాయన్నారు.పట్టభద్రుల హక్కుల కోసం నిలబడే వ్యక్తి గెలిపించుకోవాలన్నారు.కార్యక్రమంలోబిజెపినాయకులు వరుణ్‌రెడ్డి,అంబళ్ల నరేష్,కొణతం నాగిరెడ్డి,కాలం నాగయ్య,రామ్మూర్తి,శంకర్ రెడ్డి,నాగిరెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డాక్టర్ మృతి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్:** రోడ్డు ప్రమాదంలో ఓ డాక్టర్ మృతి చెందిన సోమవారం రాత్రి వేపలసింగారం గ్రామశివారులో చోటుచేసుకుంది.ఏఎస్ఐ బలరాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నరసరావు పట్టణానికి చెందిన దామచర్ల శ్రీకాంత్‌బాబు (38) హుజూర్‌నగర్‌లోని లింగగిరి రోడ్డు గల శ్రీసాయి జనరల్ హాస్పటల్ నందు డాక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 20 తేదీన తన పల్సర్ మోటార్ సైకిల్‌పై మేళ్లచెర్వు మండల కేంద్రంలో గల తన మిత్రుని జన్మదినం ఫంక్షన్‌కు తిరిగి రాత్రి 9:30 గంటల సమయంలో ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో గల వేపలసింగారం గ్రామశివారులో గల హెచ్‌పి పెట్రోల్ బంక్ దాటిన తరువాత ఆకస్మాత్తుగా గేదెలు రోడ్డుపైకి రావడంతో ప్రమాదవశాత్తు కిందపడి నుదిటిపై బలమైన గాయాలు తగిలి మృతిచెందినట్లు తెలిపారు. మృతుని అన్న దామచర్ల వేణుబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## రాజీవ్ ఆశయ సాధనకు కృషి



**ప్రజాపక్షం/కోదాడ:** మాజీ భారత ప్రధానిరాజీవ్‌గాంధీ ఆశయాల సాధనకై ప్రతిఒక్కరు కృషి చేయాలని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం రాజీవ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ యువతకు ఎన్నో మార్గదర్శకాలను దిశానిర్దేశం చేశాడని, పార్టీ కోసం తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు పరిచయం చేసింది రాజీవ్‌గాంధీ అని నేటి యువత రాజీవ్‌గాంధీని ఆదర్శంగా తీసుకోని ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పిసిసి ప్రతినిధి చింతకుంట్ల లక్ష్మీ నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, ముత్తవరపు పాండురంగారావు, పార సీతయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, షాబుద్దీన్, సూర్యనారాయణ, బాల్‌రెడ్డి, షేక్ బాగ్దాద్, కంపాటి శ్రీను, పిడతల శ్రీను, సైదిబాబు, ప్రవీణ్,ముస్తఫా, యాకూబ్,జానీ,అలీభాయ్, మునీర్ తదితరులుపాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడి వినూత్న ప్రచారం

### స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన పిడిశెట్టి రాజు

**ప్రజాపక్షం/చౌటుప్పల్:** తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు చేసి,అరెస్టులు,జైలు జీవితాన్ని గడిపిన ఉన్నత విద్యావంతుడు వరంగల్‌ఖమ్మంనల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలబడి మూడు ఉమ్మడిజిల్లాల్లోనినిరుద్యోగ యువత దగ్గరకు వినూత్న ప్రచారంతో వెళ్తున్నాడు. సిదిపేట జిల్లా కోయ్యడ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన పిడిశెట్టి రాజు ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడు. భువనగిరిలో ఉన్నత చదువులు చదువుతున్న సమయంలో తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేశాడు.

**వినూత్న రీతిలో సైకిల్ పై ప్రచారం**

బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన పిడిశెట్టి రాజు ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలబడి ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రచారానికి ధీటుగా వినూత్న రీతిలో ప్రచారం చేస్తున్నాడు. ఆర్థికంగా లేక పోయిన నిరుద్యోగుల పక్షాన నిలబడి చట్ట సభల్లో యువత తరపున గళం విప్పడానికి మూడు ఉమ్మడి జిల్లాల్లోని అన్ని మండలాలకు సైకిల్‌పై ప్రచారం చేస్తు పట్టభద్రులను ఆకట్టుకుంటున్నారు.

**అణగారిన వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యమంటున్న రాజు**

తెలంగాణ రాష్ట్రంలో అణగారిన వర్గాలకు రాజ్యాధికారం సాకారం కావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పిడిశెట్టి రాజు అంటున్నారు. బిసి జాతీయ అధ్యక్షులు ఆర్.క్రిష్ణయ్య ఆశీర్వాదంతో ఎన్నికల బరిలో నిలిచినట్లు తెలిపారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో ప్రచారానికి వచ్చిన రాజు ప్రజాపక్షం ప్రతినిధితో ప్రచార పద్ధతులను, నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాలపై తన అభిప్రాయాన్ని తెలిపారు. తెలంగాణ రాష్ట్రము ఎర్పడిన తర్వాత కూడ నిరుద్యోగుల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. కేవలం కుటుంబ పాలన చేసి, తన రాజకీయ జీవితాలను సుస్థిరం చేసుకున్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి పేపర్ లీకేజీలు చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారని విమర్శించారు. తనను ఎమ్మెల్సీగా పట్టభద్రులు గెలిపిస్తే ప్రశ్నించే గొంతుగా పోరాటం చేస్తానని తెలిపారు.పట్టభద్రులందరూ



పోలింగ్‌లో పాల్గోనాలని కోరారు.

# ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఉపేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/ఆలేరు :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను మంగళవారం వారి నివాసంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగా ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి రాజకీయ ప్రస్తావనపై ఎమ్మెల్సీ ఎన్నికల విశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకరయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల దశరథ, నాయకులు గాజుల నరసయ్య, కోటగిరి హరినాథ్, గణేష్, బిక్షపతి తదితరులు ఉన్నారు.

# సుజాత పార్థివదేహానికి నివాళి

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం బదురుపేట గ్రామ మాజీ సర్పంచ్ జంపాల దశరథ భార్య సుజాత అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దశరథను పరామర్శించి సుజాత పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న వయసులోనే సుజాత దేవుడు దగ్గరికి వెళ్లిపోవడం బాధాకరమన్నారు. తాను మృతి చెందినప్పటికీ అవయవ దాన ద్వారా మరో ఆరుగురి ప్రాణం కాపాడింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీర సారపు యాదగిరి, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, మాజీ సర్పంచ్ కూల నర్సింహులు, నాయకులు వల్లపు ఉప్పలయ్య, సిద్ధి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని ఘడియగౌరారం గ్రామానికి చెందిన నారిమళ్ళ నాగార్జున ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. దీంతో ఘడియగౌరారం గ్రామానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉజ్జిని నరేందర్‌రావు మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుబూతిని తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్‌రావు పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో నాగమళ్ళ యాదగిరి, ఆదిరాల కృష్ణయ్య, కంబాలపల్లి జంగయ్య, గుండబోయిన సైదులు, గుణమోని జంగయ్య, నారిమళ్ళ శ్రీనివాస్, నారిమళ్ళ రామస్వామి, ఎస్‌కె రహీం, సుందరయ్య, ముత్తు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డు వడ్లకు బోనస్ వర్తింప చేయాలి




**ప్రజాపక్షం/మోత్కూర్:**రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి రూ.500 బోనస్, మద్దతు ధర ఇవ్వాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకోబు రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని, మద్దతు ధర ప్రకటిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా వక్రమార్గంగా సన్నరకం వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందని అన్నా రు. తెలంగాణలో ఎక్కువగా పండించే దొడ్డు రకం వరి ధాన్యాన్ని కాకుండా సన్న రకం వరి ధాన్యాన్ని ప్రకటించడం నమ్మించి రైతులను మోసం చేయడమేనని వారు విమర్శించారు. అకాల వర్షాలతో తడిసినవరిధాన్యాన్ని,మొలకెత్తినధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని వారు కోరారు. నేటి వరకు ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో రైతు లు కల్లాల వద్దనే కాపలా ఉంటున్నారని, ఇంకో 20 రోజులు అయితే వర్షాకాలం వరి నాట్లు వస్తాయని వారు గుర్తు చేశారు. సమావేశంలో టిఆర్ఎస్ మండల నాయకులు కొండా సోమల్లు, పానుగుల విష్ణు, గజ్జి మల్లేశం పాల్గొన్నారు.

# మోదీ సంక్షేమ పథకాలు చూసి గెలిపించండి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** కొన్నిరోజుల్లో జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్లను కోరారు. మంగళవారం బిజెపి జిల్లా కన్వీనర్‌ఎన్నెం శివ కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి పట్టభద్రులను కలిసి మోడీ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను చూసి ఎమ్మెల్సీని ప్రథమ ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, పట్టణఅధ్యక్షులు డబ్బికార్ సాహెష్, ఉపాధ్యక్షులు ఏలే శ్రీనివాస్ ,కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోనస్ అన్ని రకాల వరి ధాన్యానికి ఇవ్వాలి



**ప్రజాపక్షం/మోత్కూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలలో భాగంగా వరి దాన్యానికి మద్దతు ధరతో పాటు, ఇస్తామన్న బోనస్ అన్ని రకాల ధాన్యానికి వర్తింపజేయాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మోత్కూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నో హామీలు ప్రకటించిందని అన్నారు. అవి అమలు చేయడంలో చిత్తశుద్ధి లేకుండా నానా కొర్రీలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. రైతులు పండించిన వరికి, క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి, పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే, సన్నరకం వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామంటూ, మాట మార్చటం సరికాదని అన్నారు. 90 శాతం రైతులు దొడ్డు రకం వడ్లనే పండిస్తారని, వాటిని కాదని కేవలం సన్నారకం వాటికి ఇస్తామనడం రైతులను విస్మరించటమే అవుతుందని అన్నారు. సన్న, దొడ్డు, రకాలు అంటూ, తేడాలు లేకుండావరి పండించిన రైతులందరికి మద్దతు ధరతో పాటు, రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. దాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చెయ్యాలని, వర్షాలకు తడసిన దాన్యాన్ని కూడా ఏ గ్రేడ్‌గా గుర్తించి కొనుగోలు చెయ్యాలని కోరారు.

# మాజీ సర్పంచ్‌కి సత్కారం



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు నియోజకవర్గలో కాచారం కైలాసపురం వాసవి బసవ లింగేశ్వర రేణుక ఎల్లమ్మ దేవాలయంలో వైశాఖ మాస మంగళవారం పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమాలు మంగళవారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి శర్బనాపురం గ్రామ మాజీ సర్పంచ్ సుదగాని నర్సమ్మ సత్త రాజయ్య సీనియర్ జర్నలిస్టు సిరిగిరి స్వామి హాజరై అమ్మవారికి అభిషేకం చీర సారే సమర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ఆర్యవైశ్య వర్గానికి చెందిన ఆధ్యాత్మికవేత్త వంగపల్లి అంజయ్య స్వామి గత మూడు శతాబ్దాల క్రితం రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని గురువుగారైన లక్ష్మీ నారాయణ స్వామి వారి దివ్య ఆశీస్సులతో స్థాపించి నిత్య పూజ కార్యక్రమాలు నిర్వహించడం ఆర్యవైశ్యుల నే కాకుండా ఎందరో భక్తులను దేవాలయానికి రప్పిస్తూ ముక్తిని కల్పించే ప్రయత్నం చేస్తున్న ఆంజనేయులు కి అభినందనలు అన్నారు. జోగేంద్ర పాలేంద్ర మహాముని లక్ష్మీ నారాయణ స్వాముల వారి పేరుపై అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సిద్దిపేట వాస్తవ్యులు నాగరాణి శ్రీనివాస్ ఐవిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, విశ్వనాథం, వసంత శ్రీను,రాజేశ్వరి, సంతోషి, సీతమ్మ,ఆంజనేయులు,రామయ్య, సరితా,విఠల్ అరుణ,శ్రీనివాస్, రజిత,ప్రమీల,వినోద్,లక్ష్మ ణ్,ఉమ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలి



**ప్రజాపక్షం/మోటకొండూరు:** రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజేపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిజేపి ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ అన్నారు. ఆయన మంగళవారం మోటకొండూరు మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు తండ కృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని, అదే స్ఫూర్తితో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అంతా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎమ్మెల్సీ అభ్యర్థి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని ఒకటో నెంబర్ లో ఒకటవప్రాధాన్యత ఓటు వేసి గెలిపించడం కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్,గాజుల బాలరాజు, సీనియర్ నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి పీసరి తిరుమలరెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బైరపాక స్వామి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అనంతుల పాండురంగారెడ్డి, అధికార ప్రతినిధి పాశం కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు ఎల్లంల శ్రీధర్ రెడ్డి, ఆలేటి నాగరాజు, ఉపాధ్యక్షులు మల్గ అశోక్, దాసం నాగరాజు, మండల కోశాధికారి బల్ద నరసింహులు, కార్యదర్శులు బండి కిషన్, కేసగాళ్ల మహేందర్, మండల యువమోర్చా అధ్యక్షులు భూమండ్ల సతీష్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు బోడ హరికృష్ణ, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు చాడ రజిత కొండల్ రెడ్డి, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సుల్తాన్ మహేందర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్, వివిధ బూత్ అధ్యక్షులు, వివిధ జిల్లా మండల గ్రామ పదాధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీడ ఆధ్వర్యంలో మొబైల్ శిక్షణ

**ప్రజాపక్షం/బొమ్మలరామారం:**మండలంలోని మేడిపల్లి గ్రామంలో నీడ సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ శిక్షణా కేంద్రాన్ని మంగళవారం ట్రస్టీ మెంబెర్స్ కొండల్రావు, కోఆర్డినేటర్ వెంకట్, జాషువా ప్రారంభించారు.కొండల్రావు మాట్లాడుతూ యువతకు శిక్షణ తర్వాత స్వయం ఉపాధి కోసం మొబైల్ శిక్షణ కేంద్రం సహాయం చేస్తుందని,భవిష్యత్తులో మేడిపల్లిలో నీడా సంస్థ ద్వారా మరిన్ని వృత్తి నైపుణ్య శిక్షణలు నిర్వహిస్తామన్నారు. దశరథ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్వి బిక్షపతిగౌడ్ పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు



పెన్‌పహాడ్‌లో

**ప్రజాపక్షం/ సూర్యాపేట (పెన్‌పహాడ్) :** రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని దూప హడ్ గ్రామంలో రాజీవ్ గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. మాజీ ప్రధానిలు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారని చెప్పారు. వారి ఆశయ సాధన కోసం నేటి తరం యువత ముందుకు రావాలన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దొంగరి సైదులు, ఆర్తికేశవులు, మల్లెపల్లి కర్నాకర్, పిన్నని జనార్ధన్, వెంకటేశ్వర్లు, సాంసన్, నరేందర్, వీరయ్య, నవీన్, మురలయ్య, జానకిరాములు తదిత రులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లిలో

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల కేంద్రంలోని మన కార్యాలయం మనందరి కార్యాలయంలో మంగ ళవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుక లను ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ఆధునిక భార తానికి పునాధులు వేసి పేద ప్రజల జీవితాలలో వెలు గులు నింపిన మహోన్నత వ్యక్తి రాజీవ్‌గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంక టేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, ఎంపిటిసిలు జగన్, రమావత రాణిరాజునాయక్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మంగ్యానాయక్, ఏకుల సురేష్, కైసర్‌ఖాన్, తిరందాసు రవి, మాడ్గుల యాదగిరి, ఎలిమినేటి సాయి, బొడ్డుపల్లి శంకర్, వరి కుప్పల పాండు, బక్కులయ్య, లింగయ్య, సిద్దు, అంజయ్య, మురళి కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.



చౌటుప్పల్‌లో

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** దేశానికి వన్నె తెచ్చిన సంస్క రణల కర్త ,మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ అని చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి కార్య క్రమాన్ని చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మునిసిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ్మా, నాయకులు తిరుపతి రవీందర్, ఉబ్బు వెంకటయ్య, పల్చం సత్యం, జీండ్రు అంజిరెడ్డి, జానీబాబు, ఆవుల యేసు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** భారత ప్రధానిగా దేశంలో ఐటి రంగానికి బాటలు వేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని చౌటుప్పల్ మునిసి పల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ పట్ట ణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండ లక్ష్మ ణ్ విగ్రహం వద్ద మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్దంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి దిశ నిర్దేశం చూపిన మార్గదర్శకుడని ,ఆధునిక భారతదేశానికి పునాదులు వేసి,అణగారిన బతుకుల్లో వెలుగులు నింపారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండల ఇంచార్జీ పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, ముని సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ్మా, సినియర్ నాయ కులు ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేష్ గౌడ్, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీప్, బొడిగే అరుణబాలకృష్ణ, సందగళ్ల విజయసతీష్, రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, నాయకులు బొంగు జంగయ్య, ఆవుల యేసు,ఉడుగు రమేష్, గోశిక వినయ్, వర్కాల రవి,శామకూర యాదయ్య, పోలోజు శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు.



రామన్నపేటలో

**ప్రజాపక్షం/ రామన్నపేట :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని మండల కేంద్రంలోని సుభాష్‌సెంట ర్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. రాజీవ్‌గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండి.జమీరొ ద్దీన్, జెల్లా వెంకటేశం, సాల్వేరు లింగం, అక్రమ్, గౌలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, పల్లపు రవి, అజార్, సంతోష్, జాని తదితరులు పాల్గొన్నారు.



తుర్కపల్లిలో

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఘనంగా నివాళులు అర్పిస్తూ, ఆస్పత్రులలో పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా భారతరత్న, భారతదేశనికి ఐటి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని పరిచయం చేసిన గొప్ప మహానీయుడని, దేశం గర్వించదగ్గ మహానుబావుడుఅని వారి సేవలను కొనియాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నర్సింహులు, సీనియర్ నాయకులు, ఏలుగల రాజయ్య, ఎంపీటీసీలు ధనావత్ మోహన్ బాబు నాయక్, వనజ హనుమత్ రెడ్డి,కిసాన్ సెల్ జిల్లా ఉపా ధ్యక్షులు ఏడ్ల చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ డోనికేన వెంకటేష్,జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పుల ఐలయ్య, కార్యదర్శి, పవన్ రాజ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు పట్టు నాయక్,ఎస్సీ సెల్ అధ్య క్షులు సోన్నాయిల రఘు,బీసీ సెల్ అధ్యక్షుడు రామ గోని వెంకటేష్ గౌడ్,నాయకులు బాలు యాదవ్,సోమల్ల వెంకటేష్,మహిపాల్ రెడ్డి,వంగ నారా యణ రెడ్డి,హనుమంత్ నాయక్,రాగుల శ్రీను,సురేం దర్ నాయక్,బండారి యాదగిరి,బోయిని మహిపాల్, పసుల సత్యనారాయణ,సుధాకర్ నాయక్,విటల్ నాయక్, పాముల రాజు, జగదీష్,సముద్రాల వెంక టేష్,జీవన్ కిరణ్,తదితరులు పాల్గొన్నారు.



మోత్కూర్‌లో

**ప్రజాపక్షం/మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపాలిటీ పరి ధిలో రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి మంగళవారం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగొని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పువ్వుల మాలలు వేసి, నివాళుల ర్పించారు. అనంతరం రామచంద్రు గౌడ్ మాట్లాడుతూ భారతదేశ 6వ ప్రధానిగా సుపరిపాలన అందించి, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. అంతటి మహనీయుడు ఆశయాలను సాధనకు ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు కారుపోతుల వెంకట్, మందుల సురేష్, మండల యూత్ మాజీ అధ్యక్షుడు మెంట నగేష్, మండల యూత్ అధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోమటి మచ్చగిరి, ఆర్ టి ఐ యూత్ అధ్యక్షుడు అన్నెపు పవన్, షోషల్ మీడియా కోఆర్డినేటర్ బందెల రవి, సుంకిషాల అనిల్, కూరేళ్ల నవీన్, నిమ్మల రమేష్, బీసు రాహుల్, శ్రీనాథ్ తదిత రులు పాల్గొన్నారు.




ఆలేరులో

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఇందిరాగాంధీ భవనంలో పాలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎజాస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంక టస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, కౌన్సిలర్లు చింతల పని, సునీత, శ్రీనివాస్ రెడ్డి, సమంత రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, ఎగిడి శ్రీశైలం, బీజాన భాస్కర్ పోరెల్లా సతీష్, ముదిగొండ శ్రీకాంత్, దూసరి మురళి, ప్రశాంతు, ప్రకాష్ తదిత రులు పాల్గొన్నారు.

## మల్లన్న గెలుపు కోసం ప్రచారం

**ప్రజాపక్షం /భువనగిరిరూరల్ :** ఈ నెల 27న జరగనున్న వరం గల్ ఖమ్మం, నల్లగొండ, ఉమ్మడి జిల్లాల పట్టబద్దుల శాసనమం డలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌ని అధిక మెజార్టీతో గెలిపించాలని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పట్టభద్రులకు కోరారు. తీన్మార్ మల్లన్న గెలుపు కోరుతూ భువనగిరి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారం నిర్వహిం చారు. అన్యాయాలని ఎదిరించే శక్తిగా నిర్బంధాలను ఎదుర్కొని జైలు జీవితం గడిపి పాలకులు ఎంతటి వారైనా వారి అన్యాయా లపై పోరాడే దమ్మున్న వ్యక్తి చింతపండు మల్లన్న అని ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన తుర్కపల్లి మండలం మాదా పూర్ గ్రామ బిడ్డ అయినా తీన్మార్ మల్లన్న భువనగిరిలో చదువుకు న్నందున తీన్మార్ మల్లన్న మన కుటుంబ సభ్యుడిగా భావించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించవల సిందిగా కోరారు.

## వృద్ధుడికి యశోధ వాస్కులర్ సర్జరీతో చికిత్స

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** కాళ్లలోని రక్తనాళాలు దెబ్బతిని నడవలేక మంచానికి పరిమితమైన వృద్ధుడికి యశోధ వాస్కులర్ సర్జరీతో చికిత్స అందించి సాధారణ స్థితికి వచ్చేలా చేసినట్లు యశోధ ఆసుపత్రి వాస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్ తెలిపారు. వ్యాధి నుంచి కోలుకున్న వృద్ధుడితో భువనగిరిలో విలేకరుల సమా వేశం లో మంగళవారం వాస్కులర్ వ్యాధుల గురించి వైద్యులు మాట్లాడారు. ప్రస్తుతం మదుమేహం, రక్తనాళాల సమస్యల వ్యాధులు ఎక్కువవుతున్న వారిలో గుండె, మెదడు అవయవాలకు కాళ్ల నుంచి రక్తం సరఫరా చేసే రక్తనాళాల్లో దెబ్బతిని కాళ్ల నొప్పులు, గాంగ్రీన్ వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. వాటి పట్ల అవగాహన లేకపోవడంతో చివరి దశలో కాళ్లు తీసేసే పరిస్థితి వరకు వస్తుందన్నారు. ముందస్తుగా వైద్యులను సంప్రందించినట్లు యితే వాస్కులర్ వ్యాధులు మొదటి దశలోనే ఔషదాల ద్వారా తగ్గించవచ్చుని సూచించారు. పోచంపల్లి మండలం జూలురుకు చెందిన 76 ఏళ్ల బిక్షపతికి ఎడమ కాళుకు తీవ్ర ఇన్ఫెక్షన్ అయి మంచానికే పరిమితమయ్యారు. కాలును తొలగించే పరిస్థితి వరకు వచ్చింది. అత్యాధినిక వాస్కులర్ సర్జరీ తో వ్యాధి నయం చేయ డంతో కోలుకొని తనంతట తానే నడవకల్గుతున్నాడని తెలిపారు. బిక్షపతి మాట్లాడుతూ తాను కాళు నొప్పిని నిర్లక్ష్యం చేయడం వల్ల సీరియస్ గా మారిందని, మంచానికి పరిమితమైన తనకు యశోధ ఆసుపత్రిలో సర్జరీ తో కోలుకునట్లు వివరించారు. ఈ సమావే శంలో యశోద ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాఉద్యమాలు నడిపించిన నాయకుడు కామ్రేడ్ నారాయణరెడ్డి




**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** మండలంలో సిపిఎం పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, హుజూర్‌నగర్ తాలూకా నాయకుడిగా ఈ ప్రాంతంలో ప్రజాసంఘాలు ద్వారా ప్రజా ఉద్యమాలు నడిపించిన నాయకుడు కామ్రేడ్ దిద్దకుంట్ల నారాయణరెడ్డి అని సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగండ్ల నగేష్ అన్నారు.మంగళవారం పట్టణం లోని సిపిఎం కార్యాలయం అరబండి లక్ష్మీ నారాయణ భవనంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ దిద్దకుంట్ల నారాయణ రెడ్డి 11వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నగేష్ కామ్రేడ్ నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రైతు సంఘం నాయకుడిగా,రైతు ఉద్యమాలలో కీలక పాత్ర పోషించి ఆయన నమ్మిన సిద్దాంతం కోసం పనిచేసి సిపిఎం పార్టీ మండల కార్య దర్శిగా,డివిజన్ తాలూకా కార్యదర్శివర్గ సభ్యుడిగా ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమం అభివృద్ధిలో ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. కామ్రేడ్ నారాయణరెడ్డి ఆశయ సాధన కోసం పనిచేసిన నాడే ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త నిజమైన జోహార్లు అర్పించిన వారు అవుతారని ఆయన అన్నారు.కార్యక్ర మంలో సిపిఎం నాయకులు నీలా రామ్మూర్తి, పాతూరి శ్రీనివాస రావు, ఎడ్ల సైదులు,జొన్నలగడ్డ వెంకన్న, గుర్రం యేసు, సట్టు శ్రీను, పి.శ్రీను పాల్గొన్నారు.